www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 25 జనవరి 2023
5
అన్నమయ్య



విశాఖ ఉక్కును కాపాడుకుందాం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాష్ట్రంలో ఉన్న ఏకైక భారీ పరిశ్రమ, తెలుగు ప్రజల భావోద్వేగాలు, బలిదానాలు, పోరాటాలతో నిర్మితమైన విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణ ఆపాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ కోరారు. జనవరి 27వ తేదీన విశాఖలో జరిగే కార్మిక మహాగర్జనను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మద్దతుగా మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సి.రవికుమార్, టిడిపి మండల నాయకులు రమణ, అబూబకర్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మెస్ రాయుడు, గంగాధర్, గాలి చంద్ర , మురళి సరోజనమ్మ, సిపిఐ పట్టణ కార్యదర్శి సికిందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోపు కిష్టప్ప, పండుగోల మని, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కాటంశెట్టి వెంకటయ్య, నాయకులు శివయ్య, నాగమ్మ, ఆదినారాయణ, సెల్వకుమార్, మహమ్మద్, హరి, నాగేశ్వరరావు, చంద్ర, బ్రహ్మయ్య, కేశం ప్రసాద్, గంగయ్య, సింగనమల మణి, సుబ్బరాయుడు, చలపతి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీల నిరసన



రాయచోటి : సిడిపిఒ శశికళకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని, ఫేషియల్ యాప్‌ను రద్దు చేయాలని మంగళవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఐసిడిఎస్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, రైతు సంఘం నాయకులు నాగబసిరెడ్డి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఫయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు ఆరేళ్ల టిఎ బిల్లులుకు సంబంధించి బడ్జెట్ విడుదల చేయాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు, గ్రాట్యూటీ పెన్షన్ అమలు చేయాలని పేర్కొన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని తెలిపారు. ఆన్‌లైన్ పనిభారం తగ్గించి సెంటర్‌కు నేరుగా రేషన్ సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం సిడిపిఒ శశికళకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షులు సిద్ధమ్మ, అంగన్వాడీ జిల్లా నాయకులు బంగారు పాప, ఖాజాబీ, భాగ్యలక్ష్మి, విజయ, నాగమణి, ప్రవీణ, సుమలత, భూదేవి, శంకరమ్మ, కవిత, పద్మజ, జయలక్ష్మి, దేవి, శైలజ, రమణమ్మ, మేరీ, సిద్ధమ్మ, రెడ్డమ్మ, ఉషా రాణి పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్:** స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.హరేంద్రనాథ్ శర్మ, డి.ప్రభాకర్‌రెడ్డి అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. జిఒ నెంబర్ 15ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డిఆర్.మధురవాణి, రాజేశ్వరి, గౌరి పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లె :** అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో సిడిపిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి పద్మావతికి అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ నిత్యం అంగన్వాడీ సెంటర్లకు వచ్చే గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు సేవలందించే వారిపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ గౌరవ అధ్యక్షులు జె.సుకుమారి, కార్యదర్శి ఓబులమ్మ, నాయకులు ప్రభావతి, సెక్టార్ల లీడర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** స్థానిక ప్రాజెక్టు పరిధిలోనే అంగన్వాడీ కార్యకర్తలు తమ సమస్యల పరిష్కారానికై ఐసిడిఎస్ నాగవేణికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల యూనియన్లు పాల్గొన్నారు.



లక్కిరెడ్డిపల్లె : సిడిపిఒ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు



మదనపల్లె : సిడిపిఒ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

సొంత బిడ్డల్లా చూసుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

వసతిగృహాలలో పనిచేసే అధికారులు, సిబ్బంది విద్యార్థినులను సొంత బిడ్డల్లా చూసుకొని వారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయతో కలిసి వసతిగృహాలలోని బాలికల సంరక్షణపై ఎంఇఒలు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, మెడికల్ ఆఫీసర్లు, సిడిపిఒలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 54 బాలికల వసతి గృహాలున్నాయన్నారు. వసతి గృహాలలోని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, సిబ్బంది విద్యార్థినులను తమ సొంత బిడ్డల కంటే ఎక్కువ ప్రేమతో చూసుకోవాల్సి బాధ్యత ఎంతైనా ఉందన్నారు. వసతి గృహాలల్లో 80 శాతం మంది పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థినిలు విద్యను అభ్యసిస్తుంటారన్నారు. వీరికి విద్యా భోధన చేసే ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, ప్రతి విద్యార్థినినీ తన కూతురు లాగా భావించి క్రమశిక్షణతో కూడిన మంచి విద్యాబుద్ధులు నేర్పాలన్నారు. జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, గురుకుల పాఠశాలలు, వసతి గృహాలలో ఉన్న విద్యార్థినుల సమస్యల పరిష్కారానికి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ మోనిటరింగ్ కమిటీ సభ్యులను నియమిస్తామని చెప్పారు. ఈ కమిటీలో మెడికల్ ఆఫీసర్, ఎంఇఒ, సిడిపిఓ, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్లు సభ్యులుగా ఉంటారన్నారు. వీరు నెలకు రెండు సార్లు 2వ, 4వ గురువారాలలో జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, వసతి గృహాలలో ఉండే విద్యార్థినులతో సంప్రదించి వారి సమస్యలు గుర్తించి ఉన్నతాధికాలకు తెలియజేసి పరిష్కరించాలన్నారు. ప్రతి పాఠశాలలోని ప్రిన్సిపాళ్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, పాఠశాలలో వసతి గృహాలలో ఫిర్యాదు బాక్సులు విరివిగా ఏర్పాటు చేయాలన్నారు. వసతి గృహాలలోని నర్సులు విద్యార్థినిలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. వసతిగృహాలలోని విద్యార్థులకు ఎటువంటి చిన్న హాని జరిగినా బాధితులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థినులలో భయాన్ని పోగొట్టి ధైర్యంగా తమ సమస్యలు చెప్పే విధంగా వారిలో చైతన్యం తీసుకురావాలన్నారు. వసతి గృహాలలో పనిచేసే సిబ్బంది ఎక్కువగా మహిళలే ఉంటారని వీరు విద్యార్థినుల ఆరోగ్య సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. సచివాలయంలోని మహిళా పోలీసులు, ఎఎన్ఎంలు వసతి గృహాలను తరచూ సందర్శించాల్సి ఉంటుందన్నారు. మహిళా పోలీసులు తమ ఫోన్ నెంబర్‌ను విద్యార్థులకు ఇచ్చి వారు ఫోన్ చేసినప్పుడు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎఎన్ఎంలు ముఖ్యంగా లైంగిక విద్య, రక్తహీనత నివారణ, ఇతర ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థునులకు ఎటువంటి సమస్యలున్న వెంటనే 1098 చైల్డ్ వెల్ఫేర్ టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. విద్యార్థినులు సెలవులలో ఇంటికి వెళ్లి తిరిగి హాస్టల్ కు వచ్చినప్పుడు వారి ఆరోగ్య సమస్యలపై నర్సులు ఆరా తీయాలన్నారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిడి జాకీర్ హుస్సేన్, బీసీ సంక్షేమ శాఖ అధికారి సందప్ప పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

భూ కబ్జాను అడ్డుకున్న రెవెన్యూ అధికారులు



కబ్జా స్థలంలో నిర్మించిన కట్టడాన్ని కూల్చిన అధికారులు

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్

మదనపల్లిలో సుమారు రూ.50 కోట్ల కబ్జా భూమిని కలెక్టర్ గిరీష కాపాడారు. మండలంలోని వలసపల్లి పంచాయతీ జవహర్ నవోదయ స్కూల్‌కు సమీపంలోని బోయకొండ ఆర్చికి ఎదురుగా ఉన్న మదనపల్లి-పుంగనూరు రోడ్డులోని ముంబై టు చెన్నై జాతీయ రహదారి సర్వే నెంబర్ 711/1, 711/2లోని 8.5 ఎకరాలలోని ప్రభుత్వ భూమి ఉంది. ఆ భూమిపై కన్నేసిన రాజకీయ నాయకుడు ఓ లారీ అసోసియేషన్ పేరుతో మిలిటరీ పట్టా వ్యక్తి వద్ద కొన్నట్లు రికార్డులు సృష్టించి ఆ భూమిని ఏడాదన్నర క్రితం కబ్జా చేశాడు. లారీ అసోసియేషన్ ముసుగులో అధికారం అడ్డు పెట్టుకొని అక్రమ కట్టడాలు నిర్మించాడు. ఈ భూ కబ్జాపై తతంగంపై సిఎం దృష్టికి కొందరి నుంచి ఫిర్యాదు వెళ్ళింది. రెవెన్యూ మంత్రి, కలెక్టర్ దృష్టికి కబ్జా వ్యవహారం వెళ్లడంతో కలెక్టర్ సీరియస్ అయ్యారు. రెవెన్యూ అధికారులు రాజకీయ నాయకునికి భయపడి కిమ్మనకుండా చూసి చూడనట్లు ఇన్నాళ్లు ఉండి పోయారని గ్రహించి వెంటనే కబ్జా స్థలంలో వున్న అక్రమ కట్టడాలను కూల్చివేయాలని మదనపల్లి తహశీల్దార్ సికె.శ్రీనివాసులును కలెక్టర్ గిరీష ఆదేశించారు. మంగళవారం వేకువ జామున రెవెన్యూ అధికారులను వెంటబెట్టుకొని వెళ్లి తెల్లవారే లోపే భూ కబ్జా స్థలంలో నిర్మించిన అక్రమ కట్టడాలను జెసిబిల సాయంతో కూల్చి వేయించారు. సాధారణంగా రెవెన్యూ అధికారులు పేదవాడు ఎక్కడైనా చిన్న ఇళ్లు కట్టుకోవాలని సెంటు స్థలాన్ని కబ్జా చేస్తే ఆ స్థలాన్ని నానా హంగామా చేసి కబ్జా స్థలాన్ని స్వాధీనం చేసుకున్నామని ప్రెస్‌మీట్‌లు పెట్టి ఊదరగొట్టి గొప్పలు చెప్పుకునే రెవెన్యూ అధికారులు కిమ్మనకుండా ఉన్నారు. రూ.వందల కోట్ల ఆస్తిని కబ్జా నుంచి కాపాడమని బయటకు ప్రెస్‌మీట్లు పెట్టి చెప్పుకోలేని దుర్భర పరిస్థితిలో ఉన్నారు. పట్టణంలో ఈ విషయంపై ఎక్కడ చూసినా చర్చనీయాంగా మారింది. ఇప్పటికైనా అధికారులు కన్ను తెరిచి కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



గణతంత్ర వేడుకల ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్‌పి, జెసి

గణతంత్ర వేడుకలకు పక్కాగా ఏర్పాట్లు : గిరీష

ప్రజాశక్తి - రాయచోటి

భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో అన్ని ఏర్పాట్లు పక్కాగా త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ గిరీష్ పిఎస్ రెవెన్యూ, పోలీసు, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటిలోని పోలీస్ పేరడే మైదానంలో భారత గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయాలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను గ్రౌండ్‌ను, డయాస్‌ను పోలీస్, రెవెన్యూ, అధికారులు చక్కని అలంకరణతో సిద్ధం చేయాలన్నారు. వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, స్వాతంత్ర్య సమర యోధులకు, ప్రజలకు సీటింగ్‌ను ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాటు చేయాలని ఆర్‌డిఒను, తహశీల్దార్‌ను ఆదేశించారు. ఈ మేరకు మైదానంలో ఏర్పాట్లను ఆయన పరిశీలించి తగిన ఆదేశాలు జారీ చేశారు. శాఖల ప్రగతిని చూపే శకటాల వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రౌండ్ అంతా శుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రజలు వేడుకలను వీక్షించే విధంగా అవసరమైన షామియానాలు ఏర్పాటు చేయించాలన్నారు. కార్యక్రమంలో ఎఎస్‌పి డాక్టర్ రాజ్ కమల్, రాయచోటి ఆర్‌డిఒ రంగస్వామి, మున్సిపల్ కమిషనర్ రాంబాబు, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

యువగళానికి రాష్ట్ర ప్రజలే దళం

ప్రజాశక్తి-రాయచోటి

రాష్ట్ర భవిష్యత్తుకు నాంది పలుకుతున్న నారా లోకేష్ యువగళానికి రాష్ట్ర ప్రజలే దళమని టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పేర్కొన్నారు. మంగళవారం ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద నారా లోకేష్ బాబు పాదయాత్ర విజయవంతం కావాలని కార్యకర్తలతో ప్రత్యేక పూజలు చేసి, 101 టెంకాయ కొట్టారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 నుంచి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టనున్న కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు 400 రోజులు 4 వేల కిలోమీటర్లు యువగళం పాదయాత్రను చేస్తున్నారన్నారు. యువగళం పాదయాత్రకు నారా లోకేష్ బాబుకు అండగా రాష్ట్ర ప్రజలు ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా మైనారిటీ నాయకులు మయాన ఇర్షాద్ ఖాన్, మాజీ సర్పంచ్ మల్లికార్జున, లాయర్ సతీష్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు ఖాదర్ హుస్సేన్, ఖలీల్, మాజీ కౌన్సిలర్లు రషీద్, నాగేంద్రావు, సహదేవ, టిడిపి నాయకులు మన్నేరు రామాంజనేయులు, టిడిపి మైనారిటీ నాయకులు ఖాదర్‌బాష్, రోటరీ ఫారూఖ్, బాష, లారీబాష, అన్వర్, ముత్తుకూరు రఫీ, షఫీ, ఖాదరవలీ, బాబయ్య, నాగేంద్ర, రాజశేఖర్, అప్రోజ్, బడిశెట్టి రవి,కిషోర్, విశ్వనాథ, ప్రసాద్, పాత రాయచోటి మస్తాన్, మండ్ల సతీష్, కటారు శివ,పవన్, రోబో, దుర్గ, కొట్టే ప్రవీణ్, సురేష్, ధనుంజయ్,చెన్నకృష్ణ నాయుడు, రమంజులు నాయుడు, జనార్ధన్,రమణ, హబీబ్, మధు, వాకా వాసు పాల్గొన్నారు.

మాయమాటలకు మోసపోవద్దు : డిపిఒ

ప్రజాశక్తి - వాల్మీకిపురం

బాలికలు ఎదుటివారు చెప్పే మాయమాటలకు మోసపోకూడదని, ప్రమాద సమయంలో వ్యక్తిగత రక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన టోల్ ఫ్రీ నెంబర్లను సద్వినియోగం చేసుకోవాలని డిపిఒ ధనలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బాలికను చదివిద్దాం, బాలికను రక్షిద్దాం అనే నినాదంతో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలు చేసుకోవడం వలన అనేక నష్టాలు కలుగుతాయన్నారు. నేటి పోటీ ప్రపంచంలో బాలికలకు చదువు ఎంతో అవసరమని, సమాజంలో ఏ విషయాలను తెలుసుకోవాలన్న చదువు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆకతాయిలు ఎవరైనా వేధించినా, ఏదైనా ఆపద వచ్చినా టోల్ ఫ్రీ నెంబర్ 1098, 100, 181 లకు ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో సిడిపిఒ భారతి, హెచ్‌ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'పేదల సంక్షేమానికి సహకారమందిస్తా'

రాజంపేట అర్బన్ : పేద ప్రజల సంక్షేమానికి తమ వంతు బాధ్యతగా, జన్మనిచ్చిన పెద్దకారంపల్లి పంచాయతీ అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించడానికి ఎప్పుడూ ముందు ఉంటానని ప్రవాసాంధ్రులు కెకె.రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దకారంపల్లి ఎంపిటిసి వరదరాజు కెకె.రెడ్డి నివాసంలో కలిసి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కెకె.రెడ్డి మాట్లాడుతూ పుట్టి పెరిగిన, సొంతూరి అభివృద్ధి కోసం, పేద ప్రజల సంక్షేమానికి తన వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందించడానికి అన్నివేల ముందు ఉంటానని భరోసా ఇచ్చారు. నిర్మాణంలో ఉన్న ఆలయం, తాగునీటి కోసం, విద్యాభివృద్ధి కోసం ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పంచాయతీలోని ప్రధానమైన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, సుబోద్‌రెడ్డి పాల్గొన్నారు.

'రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు'

ప్రజాశక్తి- రాయచోటి

రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు, రవాణా శాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గిరీష పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రోడ్డు భద్రతా కమిటీతో రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన భద్రతా చర్యలను వివిధ శాఖాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత కమిటీలోని ప్రభుత్వ శాఖలన్నీ సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదాల బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, స్టడ్స్, కల్వర్టులు, అండర్ పాస్‌ల వద్ద రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు, రవాణా శాఖ పక్కా ప్రణాళికతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదాలు జరిగే స్థలాన్ని గుర్తించి, అక్కడ కనీస భద్రత చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు తక్షణ వైద్యం అందించేందుకు సహాయం చేసిన వ్యక్తులకు గుడ్ సమార్టిన్ పథకం కింద రూ.5 వేలు నగదు పురస్కారం అందిస్తారని, దీనిపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. జిల్లాలో 2022లో మొత్తం ప్రమాదాలు 727, మరణాలు 293, 846 మందికి గాయాలు అయ్యాయన్నారు. ఇందులో ప్రమాదాలు వారీగా చూస్తే ఆర్టీసీ బస్సు వల్ల 45 ప్రమాదాలు, ప్రయివేట్ బస్సు 13, లారీలు 97, లైట్ మోటార్ వెహికల్స్ 190, ద్విచక్ర వాహనం 234, మూడు చక్రాల వాహనం 75, ఇతర వాహనాల 73 ప్రమాదాలు జరిగాయన్నారు. ఇ ప్రధానంగా నేషనల్ హైవే లో 447, స్టేట్ హైవే లో 113, ఇతర రోడ్లలో 167 ప్రమాదాలు చోటు చేసుకున్నాయన్నారు.

హెల్మెట్ రక్షణ కవచం : ఎస్‌పి

హెల్మెట్ రక్షణ కవచమని ద్విచక్ర వాహనదారులు తప్పక ధరించాలని ఎస్పీ హర్షవర్ధన్ రాజు పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కలెక్టర్‌తో సమన్వయం చేసుకొని ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గిస్తామన్నారు. జిల్లాలో జరిగే రోడ్డు ప్రమాదాల్లో సగం ప్రమాదాలు ద్విచక్ర వాహన ప్రమాదాలే ఉండగా అధికశాతం మరణాలు హెల్మెట్ ధరించకపోవడం వల్లే జరుగుతున్నాయని అన్నారు. ఏడు నెలల నుంచి పోలీసులు రోజూ సాయంత్రం వాహనాలను తనిఖీ చేస్తున్నారన్నారు. జిల్లాలో 63 బ్లాక్ స్పాట్లు గుర్తించామన్నారు. బారికేడింగ్స్, డ్రమ్ములు తదితర ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాద నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మలుపులు తగ్గించడం, సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం, కూడళ్లలో జీబ్రా రోడ్డు క్రాసింగ్ పేయింటింగ్ వేయించడం, వేగ నివారణకు స్పీడ్‌గన్లు ఏర్పాటు చేయాలనిన్నారు. రోడ్డు ప్రమాదాలు ఏ విధంగా జరుగుతాయి, వాటిని నివారించేందుకు తీసుకున్న చర్యలపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. సమీక్షలో జెసి తమీమ్ అన్సారీయా, డిటిసి సీతా రామిరెడ్డి, ఆర్‌టిఒ రంగస్వామి, ఆర్‌టిసి, ఆర్‌అండ్‌బి, అధికారులు, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖాధికారులు, ఎన్‌జి ప్రతినిధులు పాల్గొన్నారు.

బాలికల పరిరక్షణ అందరి బాధ్యత : జెసి



రాయచోటి : ర్యాలీ ప్రారంభిస్తున్న జెసి తమీమ్ అన్సారీయా

ప్రజాశక్తి-రాయచోటి

బాలికల పరిరక్షణ అందరి బాధ్యతని జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయా అన్నారు. మంగళవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా రాయచోటి ఏరియా ఆసుపత్రి వద్ద జెసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఏరియా ఆసుపత్రి నుంచి నేతాజీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికా సంరక్షణతో పాటు సాధికారత కల్పించే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగ బద్ధంగా బాలికలకు కల్పించిన హక్కులను గౌరవించాలన్నారు. ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా అవకాశాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. భ్రూణ హత్యల నిరోధాన్ని సామాజిక బాధ్యతగా తీసుకుని వ్యతిరేకించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో బాలబాలికల మధ్య తేడాలు చూపవద్దన్నారు. చిన్నతనం నుంచే బాలికలకు అవకాశాలు కల్పించినపుడే సమాజంలో మార్పు సాధ్యం అవుతుందన్నారు. ఆడపిల్లలకు ప్రభుత్వ పరంగా చాలా అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ర్యాలీలో డిఐఒ డాక్టర్ ఉషశ్రీ, డిప్యూటీ డిఎంహెచ్ఒ మధుసూదన్‌రెడ్డి, డెమో మీడియా అధికారిని దేవ శిరోమణి, ఎఎన్ఎం, ఆశ, బాలికలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **కలకడ :** స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో ఘనంగా జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ శేషగిరి బాబు, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, వైద్యులు డాక్టర్ మల్లికార్జున, ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటేష్, ఆరోగ్య పర్యవేక్షకులు వెంకటేశ్వర రావు, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి:** మండలంలోని కోనంపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులచే భేటీ పడావో బేటి బచావో కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కోనంపేట వైద్య అధికారి సిద్దయ్య, హెచ్‌ఎం సుబ్బరాయుడు, సిహెచ్ఒ, రవీంద్ర, హెచ్‌ఎ జి.రామచంద్ర, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **రైల్వేకోడూరు:** పట్టణంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలికా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం బాలికలకు ఉండే హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకాహారం అంశాలలో పెద్దపీట వేస్తోందన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఐసిడిఎస్ కార్యాలయంలో మొక్కలు నాటి, అంగన్వాడీ కార్యకర్తలకు మెడికల్ కిట్లను శానిటైజర్లను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్‌రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, జడ్‌పిటిసి రత్నమ్మ, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉప సర్పంచ్ తోట శివ సాయి, పట్టణ అధ్యక్షులు రమేష్, ఎంపిడిఒ నాగార్జున, సిడిపిఒ రాజేశ్వరమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థినులు పాల్గొన్నారు. **పీలేరు:** స్థానిక ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్ నాయక్, ప్రిన్సిపల్ అన్నపూర్ణ, హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు కుసుమ, అక్కయ్య, ఉమ, సిహెచ్ఒ చంద్రకళ, వెంకటరత్నం, మహిళా పోలీసులు రజని, మీనాక్షి, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



పాఠశాలలో విచారణ చేస్తున్న అధికారులు

గురుకులంలో త్రిసభ్య కమిటీ విచారణ

ప్రజాశక్తి -వాల్మీకిపురం

పట్టణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు నియమింపబడ్డ త్రిసభ్య కమిటీ విచారణ చేపట్టింది. మదనపల్లి ఆర్‌డిఒ మురళి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పీడీ ధనలక్ష్మి, డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య మంగళవారం ఉదయం గురుకులంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. బాలికలకు సౌకర్యాల కల్పన, భోజనం, వైద్యా సేవలపై ఆరాతీశారు. నాలుగు రోజుల క్రితం గురుకులంలో చోటుచేసుకున్న 9వ తరగతి బాలిక సంఘటన విషయమై నియమించిన కమిటీ గురుకులంలో సుధీర్ఘ విచారణ చేపట్టడం గమనార్హం. సుమారు ఆరు గంటలకు పైగా కమిటీ సభ్యులు రహస్య విచారణ చేపట్టారు. పాఠశాల యాజమాన్యం, విద్యార్థినులు, సిబ్బందిని విడివిడిగా విచారించారు. బాలిక సంఘటన, తదితర విషయాలపై చర్చించినట్లు తెలిసింది. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో కూడా వైద్యులు, సిబ్బందిని విచారించి వివరాలు సేకరించారు. విద్యార్థులపట్ల దృష్టి సారించి అప్రమత్తంగా ఉండాలని పాఠశాల యాజమాన్యాన్ని కూడా ఆదేశించారు. విచారణ అనంతరం సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించడం జరుగుతుందని తదుపరి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గురుకులాల సంస్థ కార్యదర్శి పవన్ మూర్తి, సిడిపిఒ భారతి, తహశీల్దార్ ఫిరోజ్‌ఖాన్, ఎస్ఐ బిందు మాధవి, డాక్టర్ కీర్తి, ప్రిన్సిపల్ గుణశేఖర్, అధికారులు పాల్గొన్నారు.

'శ్రీచైతన్య'లో ఘనంగా క్రీడా దినోత్సవం

ప్రజాశక్తి - రాయచోటి

స్థానిక శ్రీచైతన్య విద్యాసంస్థల్లో వేడుకగా క్రీడాదినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కడప డివిజన్ ఎజిఎం డి.రమణయ్య, ఆర్ఐ పి.మహబూబ్ బాషా క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. అనంతరం జాతీయ, క్రీడా జెండాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల మానసికోల్లాసాన్ని శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడానికి క్రీడలు దోహదపడుతాయని చెప్పారు. ఆరోగ్యాన్ని కాపాడడమేగాక విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవర్చ డానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. చైతన్య విద్యాసంస్థలు క్రీడలకు అధిక ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహిస్తాయని చెప్పారు. విద్యార్థులను నాలుగు హౌసులుగా హౌస్ ఆఫ్ కింగ్స్, హౌస్ ఆఫ్ మొఘల్స్, హౌస్ ఆఫ్ ఫ్యారోజ్, హౌస్ ఆఫ్ సీజర్స్‌గా విభజించి వారిమధ్య ఆటలపోటీలను నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం వివిధ క్రీడల్లో విజేతలకు మెడల్స్ తోబాటు సర్టిఫికెట్లను అందజేశారు.ఈసందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు రెడ్డిశేఖర్, బాలాజీ, భరత్ గోపిక్రిష్ణలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ సుబ్బోజి, శివార్జునరెడ్డి, ప్రసన్నకుమారి,రాధిక, వైస్ ప్రిన్సి పాళ్లు జీవానందం, ప్రతాప్, ఎఒ వెంకట్రాజు డీన్ నాగేంద్ర, అల్లా బక్షు నాగార్జున, సురేష్ ఇన్‌ఛార్జి నస్రీన్, నాగప్రియ, శశికళ హేమలతతో బాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రమాదస్థలంలో అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

హెచ్చరిక బోర్డు ఏర్పాటు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-బి.కొత్తకోట

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి అనే శీర్షికతో డిసెంబర్ 8, 2022న ప్రజాశక్తి దినపత్రికలో వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు ప్రయాణీకుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మంగళవారం హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. వివరాల్లోకి వెళితే పట్టణం నుంచి శంకరాపురం మీదుగా కర్ణాటక సరిహద్దు వరకు డబుల్ రోడ్డు నిర్మాణంలో ఉంది. రోడ్డు పనుల కోసం పట్ట ణానికి సమీపంలోని ఇండియన్ పెట్రోలుబంక్ వద్ద కల్వర్ట్ నిర్మాణానికి గుంతలు తీశారు. అక్కడ ఎలాంటి హెచ్చరిక బోర్డు లేకపోవడంతో వాహన దారులు రాత్రివేళల్లో రోడ్డులో తీసిన గుంతల్లో పడి ప్రమాదాల బారిన పడు తున్నారు. గత నెలలో ఇరువురు వ్యక్తులు ద్విచక్ర వాహనంలో వెళుతూ ప్రమా దానికి గురయ్యారు. ఉన్నతాధికారులు ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, వాహనదారులను ప్రమాదాల బారిన పడకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని వార్త ప్రచురితమైంది. ప్రజల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని అధికారులు సూచికబోర్డులు ఏర్పాటు చేశారు. హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయడం పట్ల వాహన దారులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు చేపల చెరువులకు వేలం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

2023-24 సంవత్సరానికి చేపల ఫలసాయానికై బుధవారం సామ కోటవారిపల్లి పంచాయతీలోని 11 చెరువులకు వేలంపాటను నిర్వహి స్తున్నట్లు ఎంపిడిఒ లీలామాధవి, పంచాయతీకార్యదర్శి నాగమల్లి తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు సామకోట వారిపల్లి పంచాయతీలోని బాలిరెడ్డిచెరువు, వీరరాఘవులు చెరువు, గురికివాణి చెరువు, తొట్లిచేరువు, నవరాజ్ కుంట, బురుమోనుకుంట, పెద్ద కుంట, పుర్రోనికుంట, చినకుంట, ఎర్రపాపయ్యకుంట, తురాయికుంట చెరు వులు పూర్తిగా నిండటంతో బుధవారం బహిరంగ వేలంపాటను సామకోట వారిపల్లి సచివాలయంవద్ద ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేలంపాటలో స్థానిక సర్పంచు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని అన్నారు. ఆసక్తికలిగిన వారు ముందుగా డిపాజిట్ రుసుముకట్టి వేలంపాటలో పాల్గొనాలని సూచించారు.

సర్పంచుల సంఘం జాయింట్ సెక్రటరీగా రెడ్డిరామ్

ప్రజాశక్తి-కలికిరి

రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ సెక్రటరీగా ఎ.రెడ్డిరామ్ ను నియమిస్తూ పంచాయతీ చాంబర్స్ జాతీయ అధ్యక్షులు వైవి.రాజేంద్ర ప్రసాద్ సోమవారం విజయవాడలో నియామక ఉత్తర్వులు అందజేశారు. కలికిరి మండలం మర్రికుంటపల్లె సర్పంచుగా మొదటిసారి ఎన్నికైన రెడ్డిరామ్ పంచా యతీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. పంచాయతిలో ఎవరికి ఏ అవసరం వచ్చినా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొనివెళ్లి పరిష్కా రానికి కృషి చేస్తున్నారు. విజయ వాడలో జరిగిన రాష్ట్ర సర్పంచుల సంఘం సమావేశంలో నూతన కమిటీని ఏక గ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ సంద ర్భంగా రెడ్డిరామ్ మాట్లాడుతూ నాపై నమ్మకం వచ్చి రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా పదవి బాధ్యతలు ఇచ్చినం దుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు. రెడ్డిరామ్ నియామకం పట్ల రాష్ట్రనేతలు లక్ష్మీతిరుమలరావు, సింగంశెట్టిసుబ్బరామయ్యలు హర్షం తెలిపారు.


మృతుడి భార్య జ్యోతికి చెక్కును అందజేస్తున్న మేనేజర్ శ్రీనివాస్

ప్రమాద బీమా అందజేత

పుల్లంపేట : మండల పరిధిలోగా ఆర్.గొల్లపల్లి హరిజనవాడకు చెందిన నెల్లేపల్లి రంగనాథ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. మృతుడు ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి బీమా దరఖాస్తు చేసుకోవడంతో ఎపిజిబి మేనేజర్ శ్రీనివాస్ మంగళవారం మృతుడు భార్య జ్యోతికి రూ.2లక్షలు చెక్కును అంద జేశారు. ఈ సందర్భంగా మృతుడి భార్య మాట్లాడుతూ తన భర్త జీవన్ జ్యోతి బీమాకు దరఖాస్తు చేసుకున్న విషయం తెలియదని, బ్యాంకు మేనేజర్ కృషితో బీమా సొమ్ము రూ.2లక్షలు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సంద ర్భంగా బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ విజయ్, శశికళ మాట్లాడుతూ తమ బ్యాంకు లో 18 సంవత్సరముల నుంచి 50 సంవత్సరాల లోపు ఉన్న ఖాతాదారు లందరూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన పథకం చేసుకోవాలని తెలియ జేశారు. ప్రమాదవశాత్తు ఖాతాదారులు మరణించిన వారి నామినికి రెండు లక్షల రూపాయలు నగదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

చిరుధాన్యాల సాగు లాభదాయకం

కలికిరి : అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సర సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు, కెవికె కలికిరి శాస్త్రవేత్తల నేతృత్వంలో మంగళవారం కె.విపల్లిలో రైతులకు విద్యార్థులకు చిరుధాన్యాలపై అవగాహన నిర్వహించారు. విద్యార్థులకు చిరుధాన్యాల సాగు వినియోగంపై అవగాహన ర్యాలీ, మానవ హారంలో కెవికె శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. విలువ ఆధారిత ఉత్పత్తులు, ఆరోగ్య ప్రయోజనాలు, మార్కెటింగ్ సదు పాయాలు, ప్రాసెసింగ్ యంత్రాలు, లేబరింగ్ ఫస్సై సర్టిఫికెట్, బయోప్రాసెస్ట్ గురించి వివరంగా తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామ హేశ్వరమ్మ, శాస్త్రవేత్తలు జ్యోతి, పీరుసాహెబ్, జడ్పిటిసి శృతి రెడ్డి, పీలేరు ఎడిఎ, కెవి.పల్లి ఎఒ, రైతులు విలేజ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

'మేడా' హయాంలో అభివృద్ధి శూన్యం : 'బత్యాల'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఎమ్మెల్యేగా మూడున్నరేళ్ల కాలంలో మేడా మల్లిఖార్జునరెడ్డి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బత్యాల చెంగల్‌రాయుడు విమర్శించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలో ఎమ్మెల్యేగా ఉన్న మేడా వెంకటమల్లికార్జున్‌రెడ్డి మూడు సంవత్సరాల కాలంలో టిడిపి ప్రభుత్వంలో రూ.850 కోట్లతో రాజంపేట నియోజక వర్గంలో అభివృద్ధి పనులు చేశారని, ఆ క్రెడిట్ తన తల్లి మేడా లక్ష్మీనర సమ్మకు అంకితమని ఒక పుస్తకాన్ని విడుదల చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు వైసిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా గెలిచి మూడేళ్లు పూర్తయిందని అన్నారు. రాజంపేట నియోజకవర్గాన్ని ఎన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారో మరొక పుస్తకాన్ని విడుదల చేసి తన తల్లి లక్ష్మీనరసమ్మకు ఆ క్రెడిట్ అంకితం చేయాలని డిమాండ్ చేశారు. ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో రాజంపేట నియోజకవర్గంలో ఎన్ని కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారని ప్రశ్నించారు. ఏ పనులు చేపట్టారో మరొక పుస్తకాన్ని విడుదల చేసి ప్రజలకు వివరించాల్సి ఉందని అన్నారు. ఆ పుస్తకానికి అయ్యే ఖర్చు కూడా టిడిపి భరిస్తుందని వివరించారు. పట్టణంలోని ప్రజలందరికీ భవనాలు కట్టిస్తానని 1279 మంది ప్రజల దగ్గర డబ్బులు తీసుకున్నారని, వారికి ఇంతవరకు ఇళ్లు నిర్మించలేదని విమర్శించారు. ప్రజల వద్ద తీసుకున్న డబ్బులను వడ్డీతో సహా వారికి చెల్లించాలని డిమాండ్ చేశారు. కనీసం మల్లిఖార్జునరెడ్డి తన సొంత ఊరికి రహదారి కూడా సరిగా వేసుకో లేకపో యారని విమర్శలు గుప్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మేడాపై విడుదల చేసిన పుస్తకాన్ని చూపిస్తున్న బత్యాల

ఆర్‌బికెలో విజిలెన్స్ అధికారుల తనిఖీ


ఆర్‌బికెలో రికార్డులు పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని ఆడపూరు సచివాలయ పరిధిలోని రైతు భరోసా కేంద్రాన్ని కడప విజిలెన్స్ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా విజిలెన్స్ సిఐ రెడ్డప్ప మాట్లాడుతూ జిల్లాలోని నందలూరు సచివాలయం-2, ఆడపూరు రైతుభరోసా కేంద్రా లు, చిట్వేల్-2, తిమ్మయ్యగారిపల్లి గ్రామంలో రైతు భరోసా కేంద్రా లను ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. తనిఖీలలో ఆర్‌బికెల్లో ఉద్యోగుల హాజరు, రికార్డుల నిర్వహణ, రైతులకు అందజేస్తున్న విత్తనాలు, ఎరువుల సరఫరా, పొలంబడి, పంటలబీమా, ధాన్య సేకరణ, యంత్రసేవా కేంద్రనిర్వహణ సేవల అమలుపై పరిశీలించి నివేదికను తయారు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కడప రీజినల్ విజి లెన్స్అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి బి.ఉమామహేశ్వర్,ఇదురు బాషా, రామకృష్ణ, బాలగంగా ధర్‌రెడ్డి, ఎఒ.శ్రీనివాసులు, ఎజి కె.వి.కిషోర్, ఎఇఇ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి-నందలూరు


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ, తహశీల్దార్

మండలంలోని పలు పాఠశాలల్లో మధ్యా హ్న భోజ నపథకాన్ని మంగళ వారం ఎంపి డిఒ సౌభా గ్యమ్మ, తహ శీల్దార్ ఉదయ శంకర్ రాజు, ఎంఇఒ జయ వేలు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింత కాయలపల్లె, మదన మోహనపురం, చెన్నయ్యగారిపల్లె, వైసి పల్లె, కుంపిణి పురం, నూకినేని పల్లె గ్రామాల లోని పాఠశాలలను ఆకస్మిక తనిఖీ నిర్వహించి, విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించినట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీకి ప్రభుత్వం ఆదేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందజే యాలని సూచించారు. నూకినేని పల్లెలో ఏర్పాటు చేసిన 104 మెడికల్ క్యాంపును మండల అధికారులు పరిశీలించారు.

ఆలయానికి విశ్రాంత ఎంఇఒ విరాళం

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు పట్టణం, కోటపల్లిలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయా నికి విశ్రాంత ఎంఇఒ కెఆర్.వెంకటరెడ్డి విరాళాన్ని ప్రకటించారు. మంగళ వారం కోటపల్లిలో వెలసిన పద్మావతి ఆండాళ్ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి నిత్యార్చన కోసం ప్రకటించిన రూ.25 వేలు విరాళం చెక్కును డాక్టర్ ఆర్.రవిశంకర్ రెడ్డి ఆలయ మేనేజర్ పూర్ణచంద్ర రావుకు అందించారు. ఆలయ కమిటీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే జివి.శ్రీనాథరెడ్డి, కమిటి సభ్యులు వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.


ఇదేంఖర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి

ఎటు చూసినా అవినీతే : ఆర్ఆర్

ప్రజాశక్తి - రాయచోటి

నియోజకవర్గంలో ఎటు చూసినా అవినీతి అక్రమాలే కన్పిస్తున్నాయని, అభివృద్ధి ఎక్కడ కనిపించలేదని మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని పదవ వార్డులో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సాకులు పేరుతో పింఛన్లు తొలగించడం , వీధుల్లో ఎక్కడిది అక్కడే చెత్త కుప్పలు కుప్పలు పేరుకుపోయి దుర్వాసన వస్తుందని అన్నారు. వార్డులలో ఉన్న ప్రజలకు కనీసం ఆ వార్డు కౌన్సిలర్ పేరు కూడా తెలియకపోవడం విచారకమని వాపోయారు. పాలనలో వైసిపి నాయకులు అభివృద్ధి నిధులు తెచుకోలేక ప్రజలకు దూరంగా ఉన్నారన్నారు. దీని బట్టి రాష్టంలో అభివృద్ధి జరగలేదని అనేది ఇదే నిదర్శనం అన్నారు. పట్టనానికి వచ్చిన అభివృద్ధి పనులను కమీషన్ కోసం దారి మళ్లిస్తున్నారని విమర్శించారు. ఆదాయాలు వచ్చే చోట పనులు చేపట్టారని విమర్శించారు. పట్టణంలో మైనార్టీలకు డ్రెయినేజీ సరిగ్గా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఎక్కడ చెత్త అక్కడే పడేస్తున్నారని చెప్పారు. ఫలితంగా విషజ్వరాలు ప్రబలి అనారోగ్యానికి గురవుతున్నారని, వారి సమస్యలను పట్టించుకొనే నాధుడే లేరన్నాడని వాపోయారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాష ,పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలీ , రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి వతన్ నిస్సార్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ ఛైర్మన్ ఎస్.కే.హుస్సేన్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు అతావుల్లా, ఎద్దుల లక్ష్మీ ప్రసాద్, సాయి ప్రతాప్, పట్టణ ఉపాధ్యక్షులు రెహ్మాన్, అత్తర్ జావిద్, శేషిజాబీర్, మహబూబ్ అలీఖాన్, సోనిరాజ్ కలీమ్, సత్యరెడ్డి, సయ్యద్, ఇలియాజ్, బాబుల్ రెడ్డి, రవీంద్ర నాయుడు, అబూజర్, షబ్బీర్ అహ్మద్, సయ్యద్ ఫజిల్, సాయి, న్యూఆంధ్ర ముబారక్, ఇనముల్లా, హర్షద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

త్వరలో చీనీ కొనుగోలు ప్రక్రియ

- మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చిన్నప్ప

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల మార్కెట్ యార్డులో చీనీ కొనుగోలు ప్రక్రియ త్వరలో ప్రారంభమవుతుందని మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గోటూరు చిన్నప్ప తెలిపారు. మార్కెట్ యార్డ్‌లో డైరెక్టర్లతో మంగళవారం ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా చిన్నప్ప మాట్లా డుతూ రైతులకు అనుగు ణంగా అన్ని వసతులు, జంబో షెడ్లు కూడా ఏర్పాటు చేశామని పేర్కొ న్నారు. షెడ్ల కింద వ్యాపారస్తులు చీనీని కొనుగోలు చేసుకోవచ్చన్నారు. కూరగాయల వ్యాపారానికి రూములు కట్టిస్తున్నామని తెలిపారు. జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి పలు అంశాలను చర్చించారు. అనంతరం 20 ఏళ్లుగా మార్కెట్ యార్డ్‌లో పనిచేస్తున్న జాన్ అనే వ్యక్తి ఉద్యోగ విరమణ కాబోతున్నందున ఆయనను ఛైర్మన్, డైరెక్టర్లు సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ కంచర్ల సర్వోత్తమ్‌రెడ్డి, డైరెక్టర్లు, మార్కెట్ యార్డ్ సిబ్బంది ఉన్నారు.

అభివృద్ధి అంటే రంగులు మార్చడమా..?

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, గతంలో తాము చేసిన అభివృద్ధికి రూపాలు, రంగులు మార్చి, మరమ్మతులు చేసుకుంటూ అభివృద్ధి చేశామని చెప్పుకోవడం సరిలేదని టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి ముక్తి యార్ పేర్కొన్నారు. తన స్వగృహంలో మంగళ వారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు తనకు ఎనిమిదివేల మంది సైని కులు ఉన్నా రని గొప్పలు చెబుతున్నారని అన్నారు. వారి అక్రమ వ్యాపారాల గుట్టు అంద రికీ తెలిసిం దేనని ఆరోపించారు. సింగిల్ టెండర్‌తో ఎక్సెస్‌తో పనులు చేయడం దోపిడీ అనిపించుకుంటుందన్నారు. జగన్ ప్రభుత్వం కూల్చివేతలతో ప్రారం భమైందనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. దర్గా అభివృద్ధికి రూ.కోటి ఇస్తాన ని చెప్పి ఇచ్చింది కేవలం రూ.30లక్షలు అన్నారు. ఈద్గా నిర్మిస్తానని చెప్పి ఇంత వరకూ పట్టించుకోలేదన్నారు. జామియా మసీదు, మోడంపల్లి మసీదు, ఈద్గా మసీదు, భగత్‌సింగ్ కాలనీ మసీదు, ఖాదర్‌హుసేన్ మసీదులలో కమి టీల పేరుతో వర్గవైషమ్యాలను పెంచి పోషిస్తున్నావని ఆరోపించారు. ముస్లిం సామాజిక వర్గంపై మీ పెత్తనం ఏంటని సూటిగా ప్రశ్నించారు. రాజకీ యాలకతీతంగా అభివృద్ధిని ఆశించే ముస్లిం జాతి ఏకమవుతుందన్నారు. సమా వేశంలో టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు కతుబుద్దీన్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సైన్స్ ఒలంపియాడ్‌లో గోల్డ్ మెడల్

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతేడాది నవం బర్‌లో నిర్వహించిన సాఫ్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ విభాగంలో స్థానిక స్వామి వివేకానంద పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న తమ్మిశెట్టి పూర్విక గోల్డ్ మెడల్ సాధించింది. అంతర్జాతీయ, జాతీయ, ప్రాంతీయ స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి బంగారు మెడల్‌తోపాటు సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ ద్వారా ప్రశంసాపత్రాన్ని అందుకుంది. ఈ సందర్భంగా విద్యార్థినితల్లిదండ్రులు తమ్మిశెట్టి అమర్నాథ్, పద్మావతి, పాఠశాల కరస్పాండెంట్, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. ఆ మేరకు మంగళవారం పాఠశాలలో టి.పూర్వికను అభినందించారు.

'బంగారుతల్లి'ని పునరుద్ధరించాలి

- పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

బాలిక, మహిళా సాధకారత పట్ల కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి, రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బంగారు తల్లి పథకాన్ని పునరుద్ధరించాలని పిసిసి మీడియా ఛైర్మన్ ఎన్.తులసిరెడ్డి తెలిపారు. స్థానికంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2009లో జనవరి 24న జాతీయ బాలికా దినంగా నాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బంగారుతల్లి పథకాన్ని ప్రకటించిందని తెలిపారు. బాలికల పట్ల సమాజం చూపుతున్న వివక్షను రూపు మాపడమే దీని లక్ష్యమన్నారు. పేద కుటుంబాల్లోని బాలికకు పోష్టికాహారం, ఆరోగ్య సంరక్షణ, బాలిక విద్యను ప్రోత్సాహించడం, ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులను ప్రోత్సహించడం, ఆడ శిశువుల భ్రూణ హత్యలను నివారించడం అనేది బంగారు తల్లి ప్రయోజనాలుగా ఆయన వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ఈ మంచి పథకాన్ని చంద్రబాబు ప్రభుత్వం రద్దు చేశారని, దాన్ని జగన్ ప్రభుత్వం పునరుద్ధరించక పోవడం దురదృష్టకరమన్నారు.

పశువ్యాధులపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - జమ్మలమడుగు

పశువ్యాధులపై వాటి యజమానులకు అవగాహన ఉండాలని పశువైద్యాధికారి డాక్టర్ జాన్ సుధాకర్ తెలిపారు. మండలంలోని కొట్టాలపల్లి గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో పొద్దుటూరు పశువైద్య కళాశాల బృందం, జూనియర్ పశు వైద్యులతో కలిసి జాతీయ సేవ పథకం కింద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీవాలకు వైద్య పరీక్షలు చేశారు. రైతులకు పలు సూచనలిచ్చారు. అవసరమైన మందులు, ఖనిజ లవణ మిశ్రమాలను ఆరెస్, దోమేస్ట, నాచురల్ రెమెడీస్ కంపెనీల వారు ఉచితంగా పంపిణీ చేసినట్లు డాక్టర్ తెలిపారు. నట్టల నివారణ మందులను రైతులకు అందజేశామన్నారు. జూనియర్ డాక్టర్లు స్పెషలిస్ట్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సన్న జీవాల సంరక్షణ గురించి వివరించారన్నారు. కార్యక్రమంలో పశు వైద్య కళాశాల జాతీయ సేవ పథకం అధికారులు డాక్టర్ పి.కళ్యాణి, డాక్టర్ సాయిదిలీప్ గుప్త, క్లినికల్ విభాగం ఆచార్యులు డాక్టర్ ఎం.భార్గవి, డాక్టర్ ఎం.భాస్కర్, గండికోట సర్పంచు ఈశ్వర్, గొర్రెల సంఘం అధ్యక్షుడు హరి నారాయణ, జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు.

భారతావనిలో మహిళకు విశిష్ట స్థానం

ప్రొద్దుటూరు : భారతావనిలో మహిళకు విశిష్టస్థానం ఉందని కౌన్సిలర్ భారతి తెలిపారు. జాతీయ బాలికాదినోత్సవం సందర్భంగా మంగళవారం 2వ వార్డు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో అవగాహన సమావేశం నిర్వహించారు. హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వరరెడ్డి, సిర్డ్స్ సొసైటీ అధ్యక్షులు సుబ్బారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు గీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఇటుకలబట్టి కార్మికులతో మాట్లాడుతున్న సిఐ, కార్మికశాఖ అధికారి

ఇటుకల బట్టి కార్మికులకు విముక్తి

ప్రజాశక్తి-కె.వి.పల్లి

మండలంలోని చింతమాకులపల్లి వద్ద ఇటుకలబట్టి యజమాని విజయ్‌కుమార్ దగ్గర పనిచేస్తున్న ఒడిస్సా రాష్ట్రానికి చెందిన 8 మంది ఇటుకల బట్టి కార్మికులకు పోలీసులు, కార్మికశాఖ అధికారులు మంగళవారం విముక్తి కల్పించారు. ఇటుకబట్టి నిర్వాహకుడు మానసికంగా హింసిస్తున్నాడని కార్మికులు జిల్లా అధికారుల దృష్టికి తీసుకవెళ్లారు. అధికారుల ఆదేశాల మేరకు చింతమా కలపల్లికి అసిస్టెంట్ లేబర్‌ఆఫీసర్ ఆనంద్, సిఐ నాగేంద్ర సహకారంతో కార్మికు లను విచారించి క్షేమంగా పీలేరు బస్టాండుకు తరలించి అక్కడి నుంచి వారి స్వగ్రామానికి వెళ్లే విధంగా ఎటువంటి ఆటంకం లేకుండా ఏర్పాటు చేశారు. ఎస్ఐ లోకేష్ ఆధ్వర్యంలో ఎఎస్ఐ కాలేశా దగ్గరుండి వారి ప్రయాణ ఖర్చులు అందించి వారిని వారి స్వగ్రామానికి పంపించారు. ఇటుకబట్టి యజమాని వేదింపుల నుండి విముక్తి కల్పించినందుకు కార్మికులు పోలీసులు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పీలేరు కార్మికశాఖ అధికారి ఆనంద్ బాబు మాట్లాడుతూ ఇలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే కఠినచర్యలు తప్ప వని, ఇంకొకసారి ఇలా చేయరాదని యజమానిని హెచ్చరించారు. ఇటుక బట్టీలు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ లేబర్ సర్టిఫికెట్ పొంది ఉండాలని తెలిపారు.

లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - రామసముద్రం

రాష్ట్రంలో విధ్వంసకర పాలనలో ప్రజలను విముక్తి చేయడం కోసం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టనున్నారని నియోజకవర్గ టిడిపి నాయకులు శ్రీరామినేని జయరామ నాయుడు పేర్కొన్నారు. లోకేష్ పాదయాత్రలో తాను భాగస్వామిని అవుతానని అన్నారు. మంగళవారం ఆయన రామసముద్రం మండల పర్యటనలో తెలిపారు. మండలంలోని చొక్కాండ్లపల్లిపంచాయతీ పురాండ్లపల్లిగ్రామంలో పర్యటించారు. కార్యక్రమంలో చొక్కాండ్లపల్లి పంచాయతి అధ్యక్షులు సిసి వెంకటరమణ, శ్రీరా ములు, సీనప్ప, నారాయణ, మళ్ళీకార్జున్, శీన, సురేష్, శంకరప్ప, కృష్ణమూర్తి, చంద్రారెడ్డి, వెంకటరమణ, పెంచుపాడుస్వామి, చలపతి నాయుడు పాల్గొన్నారు.

మానవ హక్కుల ఉల్లంఘన సరికాదు

ప్రజాశక్తి - రాజంపేట

సమాజంలో మానవ హక్కుల ఉల్లంఘన అధికంగా ఉందని, ఇలా జరగకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కన్వీనర్ డాక్టర్ ఎం.పద్మలలిత పేర్కొన్నారు. స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఒకరోజు టెక్నికల్ ప్రోగ్రామ్ మంగళవారం ఇఇఇ విభాగం ఆధ్వర్యంలో జరిగింది. వన్డే బేసిక్ టెక్నికల్ ప్రోగ్రామ్ ఆన్ హ్యూమన రైట్స్ అను పేరిట జరిగిన కార్యక్రమంలో మన దేశంలో ప్రతి పౌరునికిగల మానవ హక్కులు, వాటి అవసరాలు గురించి వివరించారు. మనదేశంలో జరిగే ఎన్నో అవాంచనీయ సంఘటనలు, ప్రాథమిక హక్కులు ఉల్లంఘన వలన ఎంతో నష్టపోతున్నామని అన్నారు. నిత్యం జరిగే అవాంఛనీయ సంఘటనలు గురించి కూడా చర్చించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి. నారాయణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ముందుగా తమ జీవితం ఆవశ్యకత ఏమిటో తెలుసుకోవాలన్నారు. ప్రాథమిక హక్కులు తమకు తాము పాటిస్తూ ఎదుట వారు కూడా పాటించేలా తీర్చిదిద్దాలని తెలిపారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరిగినా వాటిని చాకచక్యంగా తీసుకొని పరిష్కార మార్గాలు వెతకాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్, హెచ్ఒడి, డిపార్టుమెంట్ ఆఫ్లా, తిరుపతి ఎస్.మాధురి పరదేశి, చంద్రవదన పార్వతీ, కాశీవిశ్వనాథ్, హేమకేశవులు, భాస్కర్ పాల్గొన్నారు.

భ్రూణ హత్యలు నివారించాలి

రాయచోటి : భ్రూణహత్యలు నివారించాలని కాంగ్రెస్‌పార్టీ రాయచోటి నియోజ కవర్గం ఇంచార్జ్ అల్లాబకాష్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా బాలికలకు కల్పించిన హక్కులను గౌరవించాలన్నారు. ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా అవకా శాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. కుటుంబాల్లోని బాలికకు పోష్టికాహారం, ఆరోగ్య సంరక్షణ, బాలిక విద్యను ప్రోత్సాహించడం, ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులను ప్రోత్సహించడం, ఆడశిశువుల భ్రూణహత్యలను నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. బాలిక, మహిళా సాధికారత పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే బంగారుతల్లి పథకాన్ని పునరుద్ధరించాలని చెప్పారు. కార్యక్రమంలో చెన్నకృష్ణ, నాగయ్య,రవణమ్మ, నాగలత పాల్గొన్నారు.

నందలూరు రైల్వేపై నిర్లక్ష్యం

నందలూరు : గతంలో గుంతకల్ డివిజన్‌లోని రైల్వేపరంగా ఎంతో గుర్తింపు పొందిన నందలూరు రాజకీయ నాయకుల అలసత్వం, రైల్వే అధికారుల అత్యుత్సాహంతో నేడు కార్యాలయాలు అన్ని ఇతర ప్రాంతాలకు తరలిపోయి శ్మశానంగా మారిందని ఐకెపిఎస్ అధ్యక్షులు పోతురాజు మస్తానయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నందలూరు రైల్వే కేంద్రంలో తరలిస్తున్న కార్యాలయాలను స్థానికంగానే ఏర్పాటు చేయాలని, ఎత్తివేసిన లోకోషెడ్ స్థానంలో మరొక పరిశ్రమ ఏర్పాటు చేయాలని, మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో స్థానిక ప్రజలతో ఐకెపిఎస్ సంస్థ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కరోనా ఉధృతంగా ఉన్న సమయంలో నందలూరులో నిలుపుదల చేసే అన్ని రైళ్లను ఎత్తివేశారని, ఐకెపిఎస్ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ప్రజాప్రతినిధులు సహకారంతో నందలూరులో తిరుమల, హరిప్రియ ఎక్స్‌ప్రెస్‌లను నిలుపుదల చేయడం జరిగిందన్నారు. నందలూరులో రైల్వే పరంగా అభివృద్ధికి తోడ్పాటు అందించాలని, నిలుపుదల చేసిన రైళ్లను తిరిగి పునరుద్ధరించాలని కోరారు.

క్రైం కార్నర్

అనుమానాస్పద స్థితిలో ఇద్దరు మృతి

రాజంపేటలో ఒకరు..రాయచోటిలో మరొకరు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్


అనుమానాస్పద స్థితిలో పడి ఉన్న మహిళ మృతదేహం

మండల పరిధి లోని వెంకటరాజంపేట గ్రామ సమీపంలో జాతీయ రహ దారిని ఆనుకుని హెచ్‌పి పెట్రోల్ బంకు వద్ద మంగళ వారం ఓమహిళ అనుమానా స్పదస్థితిలో మృతి చెందింది. రాబడిన సమా చారం మేరకు డిఎస్‌పి శివ భాస్కర్‌రెడ్డి, రూరల్ సిఐ పుల్లయ్య, ఎస్ఐ భక్తవ త్సలం సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకున్నారు. మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఆస్ప త్రికి తరలించారు. మృతి చెందిన మహిళ కడప నగరానికి చెందిన ఎస్.కళావతిగా గుర్తించారు. ఇదిహత్య లేదా ఆత్మహత్య అన్నది పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది. **రాయచోటి టౌన్ :** సిబ్యాలగ్రామం దయ్యాల మోర్వ దగ్గర అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతిచెందాడు. అర్బన్ సిఐ సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు సిబ్యల పంచాయితీ గొర్లవాండ్లపల్లికి చెందిన నాగేశ్వరరావు(45) దెయ్యాల మొర్వా దగ్గర అనుమానాస్పదంగా మృతిచెంది కుళ్ళి పోయిన స్థితిలో ఉన్నాడని తెలిపారు. మృతడికి, భార్యకు మనస్పర్థలు ఉన్నందున గత వారం మనస్థాపం చెందిన నాగేశ్వరరావు చనిపోవాలని పురుగుల మందు తాగ డంతో వెంటనే బంధువులు చికిత్స కోసం రిమ్స్‌కు తరలిం చారని అక్కడ వైద్యం అనంతరం ఇంటికి వచ్చిన తర్వాత గత ఆరురోజుల నుండి కనబడకుండా వెళ్లి పోయారని చెప్పారు. ఈ క్రమంలోనే సోమవారం నాగేశ్వరరావు మృతదేహం కుళ్ళిన స్థితిలో కనపడిందని తెలిపారు. మృతుడు కమ్మపల్లిలో ఉన్న తన భార్య లక్ష్మీ దగ్గరకు వెళ్లి తరచు గొడవ పడడంతో వీరబల్లి పోలీస్‌స్టేషన్‌లో ఇతనిపై గతంలో కేసు నమోదు అయిందని తెలిపారు. ఈ ఘటనపై నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.